జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 19 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 6



# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు నాణ్యతతో పూర్తి చేయండి

**ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో సత్వరమే పూర్తి చేయండి. మధిర పట్టణ అభివృద్ధి పనులపై మున్సిపల్ ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిర మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని

మిగతా 2 లో...



# యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి


**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

- రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి
- యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు
- ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు రైతులు ఆందోళన చెందవద్దు
- యూరియా, ఎరువుల లభ్యతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చిన మంత్రి తుమ్మల



2 లో...

# కేంద్ర పన్నుల నికర ఆదాయంలో గత ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రాలకు రావాల్సిన వాటా ఎంత



**ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

6 లో...

- భద్రాద్రి రాముని సాక్షిగా చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం
- లక్ష మందితో జరగనున్న ఇందిరమ్మ గృహప్రవేశ మహోత్సవం
- బెండలంపాడు గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహప్రవేశం
- పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు ఇళ్లు అందజేస్తున్న ప్రభుత్వం
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది..

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామంలో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు , అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో

మిగతా 2 లో...

## ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

6 లో...





2 లో..

# అర్ధరాత్రి రెచ్చిపోతున్న దొంగలు

- ఒకేసారి నాలుగు ఇళ్ళల్లో చోరీలకు పాల్పడిన సంఘటన
- గత రెండు నెలల్లో నాలుగు చోట్ల దొంగతనాలకు పాల్పడిన దొంగలు
- దూర ప్రయాణాలకు వెళ్లాలంటే జంకుతున్న ప్రజలు
- పోలీసులకు అనుమానం రాకుండా సినీ పక్కిలో చోరీలకు పాల్పడుతున్న దొంగలు
- వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న మండలవాసులు



## అర్ధరాత్రి రెచ్చిపోతున్న దొంగలు

**బోనకల్,ఆగస్టు 18,(ప్రజాజ్యోతి):** మండలంలో ఆదివారం రాత్రి చిరునోముల క్రాస్ రోడ్డు వద్ద గల ఓ ఇంట్లో దొంగతనం కలకలం రేపింది.కుటుంబ సభ్యులు గత మూడు రోజులుగా ఇంటిలో ఎవరు లేకపోవడంతో ఇంటికి తాళం వేసిన విషయాన్ని పసిగట్టిన దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. అర్ధరాత్రి సమయంలో తలుపుకి వేసిన తాళం పగలుకొట్టి దొంగతనానికి పాల్పడినట్టు స్థానికులు చెబుతున్నారు, ఇంట్లో ఉన్న కొంత నగలు,నగదును దొంగలు దోచుకెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు,అక్కడితో ఆగకుండా మరో మూడు చోట్ల చోరీలకు యత్నించినట్లు తెలుస్తోంది,చిరునోముల క్రాస్ రోడ్ ఘటనపై స్థానికులు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది,ఇదిలా ఉండగా గత రెండు నెలల వ్యవధిలోని మండల కేంద్రంలో సాయిబాబా గుడిలో హుండి పగలకొట్టి నగదు అపహరణ, అలాగే మండల కేంద్రంలో వైన్ షాప్ లో దొంగతనం, బోనకల్ లోని ఓ షాపు షట్టర్ పగలకొట్టిన సంఘటన,కలకోట గ్రామంలో ఓ రైతు ఇంట్లో చోరీ ఇలా వరుస దొంగతనాలతో మండల కేంద్రంలోని వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు,సామాన్య ప్రజలు తీవ్రభయాందోళనలకు గురవుతున్నారు, పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి మండల వ్యాప్తంగా నిఘా పెంచాలని కోరుతున్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు నాణ్యతతో పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి...)

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు.సోమవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మధిర పట్టణ సమగ్ర అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నెలకు ఒకసారి మున్సిపల్ ఇంజనీర్ ఇన్ చీఫ్ (ENC), ప్రతి 15 రోజులకు సీఈ స్థాయి అధికారులు విధిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. నాణ్యతతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల ప్రగతికి సంబంధించి ప్రతి వారం, 15 రోజులు, నెల రోజులు వ్యవధిలో టార్గెట్ లు నిర్దేశించుకుని ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిర్మాణానికి సంబంధించి మధిర పట్టణ ప్రజలకు సవివరంగా తెలియజేయాలని, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లను భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రతిష్టాత్మమైన ఈ ప్రాజెక్టు పనులపై నేను తరచూ సమీక్ష చేస్తానని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. అమృత్ స్కీం కింద జరుగుతున్న అభివృద్ధి పనులు, జాలి మూడు నుంచి మధిర పట్టణానికి తాగునీటి సరఫరా పనులకు సంబంధించిన అంశాలను డిప్యూటీ సీఎం సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందుతున్నప్పటికీ స్వల్ప అంతరాయాలు లేకుండా భవిష్యత్తులోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాలి మూడి నుంచి మధిర పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ప్రణాళికలు రూపొందించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.వైకుంఠధామం లో జరుగుతున్న పనులను డిప్యూటీ సీఎం సమీక్షించారు. వైకుంఠధామం భూములను ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో పనులపై డిప్యూటీ సీఎం ఆరా తీశారు.హైదరాబాదులోని జూబ్లీహిల్స్ వైకుంఠ దామం తరహాలో మధిర వైకుంఠధామం నిర్మాణం జరగాలని ఆదేశించారు.నెల రోజులు అంబేద్కర్ స్టేడియం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మధిర పట్టణంలో చెత్తను పూర్తిగా డంపింగ్ యార్డ్ కు తరలించాలి తప్ప రహదారుల వెంట చెత్త కనిపించడానికి వీల్లేదని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వరద నీరు వెళ్లిపోవడానికి మున్సిపల్ అధికారులు రూపొందించిన డ్రైనేజీ ప్రణాళికలను సమీక్షించారు. మధిర మున్సిపల్ నూతన భవన నిర్మాణ ప్రణాళికలు, ఎలివేషన్ పనుల పైన సమీక్షించారు. పర్యాటక,మున్సిపల్, రోడ్లు భవనాల ఈ మూడు శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ట్యాంక్ బండ్, ఇతర నగర సుందరీకరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ. టి కే శ్రీదేవి, పబ్లిక్ హెల్త్ ఈఎన్సీ భాస్కర్ రెడ్డి, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ పాల్గొన్నారు.

## ఆర్.ఎం.పి. వద్ద చికిత్స తీసుకొని అధిక జ్వరంతో యువతి మృతి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక పెదగోపతి.గ్రామ ఆశ కార్యకర్త, ఏ.ఎన్.ఎం. లు తనికెళ్ల గ్రామం లోని స్వాతి ఇంటికి గృహ సందర్శనలో భాగంగా జ్వరంతో బాధపడుతున్నట్లు గా గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి డాక్టర్ ను కలిసి పరిక్షలు చేయించుకొని చికిత్స పొందాలని,నిర్లక్ష్యం చేయవద్దని తెలిపినా వారు పి. హెచ్.సి. కి రాకుండా గ్రామంలోని ఆర్. ఎం. పి. డాక్టర్ వద్ద చికిత్స ఇప్పించారు. ఆశ కార్యకర్త, ఏ.ఎన్.ఎం. మళ్లీ ఒకసారి స్వాతి తలితండ్రులను కలిసి ఆమె ఆరోగ్యం గురించి వాకబు చేయగా స్వాతి కోలుకుంటున్నదని తెలిపారని, ఈలోపు జ్వరం తగ్గకపోవడంతో ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు.అక్కడ చికిత్స పొందుతూ 16.08.2025 న మరణించారని పెదగోపతి మెడికల్ ఆఫీసర్ తెలిపారు.

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది

(మొదటి పేజీ తరువాయి...)

సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్నకల కలగానే మిగిలిపోయింది అని అన్నారు.అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు.ఈ శ్రావణ మాసం 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యగా,వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది.గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి.మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం.సోమవారం అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు.జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని అంచనా.కాబట్టి,కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు . అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండలంపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు.ఈ సందర్భంలో పోలీస్ బందోబస్తు,వీఐపీల ప్రోటోకాల్,ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై ఎస్పీ వివరాలు తెలియజేశారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ మొత్తం సమన్వయం చేపడతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే సమీపంలోని 30 కిలోమీటర్ల పరిధిలోని మండలాల నుండి ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల (SSGs) సభ్యుల రాకపోకలపై ప్రత్యేక మొబిలైజేషన్ ప్రణాళిక రూపొందించామని తెలిపారు.ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ వివరించారు.రోడ్ల మరమ్మత్తులు,బురద తొలగింపు,పిచ్చి మొక్కల నివారణ, డోజర్లు వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.హెలిప్యాడ్,లైటింగ్ తాగునీరు,పార్కింగ్, ప్రజా సౌకర్యాలు,డయాస్ ఏర్పాటు,మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు.అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్ మరియు సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐ డి సి చైర్మన్ మొవ్వ విజయ్ బాబు,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల ఆదరణ పథకం విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణా రావుతో కలిసి సోమవారం యూరియా,ఎరువుల లభ్యతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద్ రావుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురవడం వల్ల రాష్ట్రంలో వరి,పత్తి,మొక్కజొన్న వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం జరిగిందని తెలిపారు.మన దగ్గర ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ తో రైతులకు సరఫరా చేస్తున్నట్లు అన్నారు. రాబోయే 15 రోజుల పాటు యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని,ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు.ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న యూరియా స్టాక్ సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు.ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని,అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే. రామకృష్ణారావు మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు.రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.యూరియా,ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించా లని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్,ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది,ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా, శాస్త్రీయంగా కేటాయింపులు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని,రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు.వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు.జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు.జిల్లాలో ఎరువులు,యూరియా లభ్యత,సరఫరాపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా యూరియా కోసం రైతులు ఇబ్బంది పడరాదని,ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ అవసరం ఉన్న మేరకు యూరియా సరఫరాకు వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో యూరియా కొరత లేదని ఈ సందేశం ఫీల్డ్ లెవల్ లో వెళ్ళాలని అన్నారు. మండలాల్లో ఎక్కడైనా కొరత ఉంటే తనకు తెలియజేయాలని వెంటనే ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తెప్పిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య,జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా మార్క్ ఫెడ్ అధికారిణి సునీత,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం తేవాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి-పొన్నం వెంకటేశ్వరరావు
- సంక్షేమ పథకాలను నిజమైన పేదలకే వర్తింప చేయాలి
- మెరుగు సత్యనారాయణ, ఎర్ర శ్రీనివాస రావు.



**కల్లూరు ఆగస్టు 18 ప్రజా జ్యోతి :**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభ సోమవారం తన్నీరు కృష్ణార్జునరావ్, పిల్లి నాగమణి, పులి కృష్ణయ్య అధ్యక్షతన కల్లూరు స్వాగత్ రెస్టారెంట్లో జరిగింది. ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భాగంగా కేంద్రంలో 50 లక్షల 60 వేల కోట్ల బడ్జెట్ పెరిగిన కేవలం 69 వేల కోట్లు కేటాయించి ఉపాధి కూలీలకు కూలి గిట్టబాటు కాకుండా అన్యాయం చేస్తుందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనులు తగ్గి కూలి కోసం ఎదురుచూస్తున్న కూలీలకు పని కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఉపాధికి నిధులు తగ్గించడం వల్ల ఇతర పనులకు కారు చౌకగా కూలీలు శ్రమ దోపిడీకి గురవుతున్నారని విమర్శించారు. గ్రామాలలో ఆదాయం లేక వైద్యం కుటుంబ అవసరాలకు కుటుంబ పోషణకు ఆర్థిక వనరులు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూలి చట్టం అమలు కోసం, వ్యవసాయ కార్మికుల భద్రత రక్షణ కోసం సమగ్ర కూలి చట్టం తేవాలని ఆ చట్టం అమల్లోకి గ్రామపంచాయతీలను, వేదికలుగా నిర్ణయించాలని పంచాయతీ పరిధిలో కేరళ తరహాలో నమోదు చేసి పనులన్నింటికీ రేట్లు నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించి ఉపాధికి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని సంవత్సరంలో ప్రతి సభ్యుడికి 200 రోజులు ఉపాధి పని కల్పించాలని డిమాండ్ చేశారు. కూలీల రక్షణకు భద్రతకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ఉపాధి కూలీలకు కుటుంబ అవసరాలకు అందుబాటులో లేక నిత్యవసర వస్తువులు ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని పేద కుటుంబాల పోషణ రక్షణ కోసం ప్రతి కూలి కుటుంబానికి నెలకు పదివేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు అందించాలని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ సంపదను పేదల కష్టార్జితాన్ని ప్రభుత్వానికి ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చిన సంపదను అంబానీ, ఆదానీలకు దోచి పెడుతున్నారని అన్నారు. సమస్యల పరిష్కారం చేతకాక కట్టుకునే బట్టల మీద, మనసుల ఆహార అలవాట్ల మీద ఆంక్షలు విధించి దళితులను గిరిజనులను మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు, పేదలు ఐక్యంగా పోరాడాలి అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు చలమాల విఠల్రావు, రైతు సంఘం నాయకులు మాదాల వెంకటేశ్వరరావు, సామినేని హనుమయ్య,ఈ మహాసభలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా తన్నీరు కృష్ణార్జున రావు. జాజిరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరి యు 17 మంది నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు. కమిటీ సభ్యు లు చెమట విశ్వనాథం, కోవారపు లక్ష్మణరావు, ఎలిగినేని రామారావు, మన్నేపల్లి రామారావు. గాయం తిరుపతి రా వు, దామతొట్టి పుల్లయ్య, రాజనేని మంగమ్మ, కమిటీ సభ్యులుగా ఎన్నిక జరిగింది.

## ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ వాడడం మేలు:ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు18(ప్రజా జ్యోతి ):**మహిళలు,యువతులు ఏ ఇన్వేషన్స్ వారు అందిస్తున్న ఆర్గానిక్ శానిటరీ,ప్యాడ్స్ ను నెలసరి సమయంలో వాడటం మేలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం పట్టణంలోని చెర్రీస్ రెస్టారెంట్లో ఏ ఇన్నోవేషన్స్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ఆమె ప్రారంభించారు. అదేవిధంగా ఆ సంస్థ ఆధ్వర్యంలో తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చిన వెల్లో విష్ బయో డిగ్రేడబుల్, ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జగం అశ్వినితో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్న శానిటరీ ప్యాడ్స్ కు బదులు ఏ ఇన్వేషన్స్ అందిస్తున్న ఆర్గానిక్ ఫ్యాట్స్ ను వాడటం వల్ల,ఎలాంటి సైడ్ ఎఫెక్టులు లేకుండా, సౌకర్యవంతంగా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం రాజేశ్వరరావు, సిడిపిఓ మెహరున్నీసాబేగం, తోట సుజలా రాణి, పలు స్వచ్ఛంద సంస్థల బాధ్యులు కొనకళ్ల సుధారాణి, గాదె నరసింహారెడ్డి, వలపర్ల రవి, ఇనపనూరి రాధాకృష్ణ, కామెర్ల క్రాంతి, జొన్నలగడ్డ రాజు, జంగా సత్యనారాయణ, గట్టె వాసు, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, కమల్ పషా పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ల ముంపుకు శాశ్వత పరిష్కారం చూపాలి

- సీపీఎం నేత కొండబోయిన నాగేశ్వరరావు.



**కారేపల్లి :** సింగరేణి మండలం పేరేపల్లిలోగాల డబల్ బెడ్ రూమ్ వాసులను వరద ముంపు నుంచి కాపాడటానికి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సోమవారం పేరేపల్లి లో బుగ్గ వాగు వరద ముంపుకు గురైన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది వర్షాకాలంలో వరదొచ్చినప్పుడల్లా కాలనీ వాసులకు తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరదలు వచ్చినప్పుడల్లా తాత్కాలిక పునారవాసం తప్ప శాశ్వత పరిష్కారం చూపటం లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ప్రాంతంలో బుగ్గ వాగు మంపు నుంచి రక్షణ కు రక్షణ గోడ కడతామని ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీలు అమలుకు చిత్త శుద్ధిగా పనిచేయటం లేదన్నారు. పేరేపల్లి – మాదారం మధ్య బుగ్గ వాగు పై హైలెవెల్ వంతెన నిర్మించకపోవటంతో ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయి ఆ ప్రాంత ప్రజలు అవస్థలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంటితుడుపుగా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు హడావుడి పర్యటనలు చేసి హామీలు ఇవ్వటం కాదని పరిష్కానికి నిధులు కేటాయించి సమస్య పరిష్కరించాలనిఆయన డిమాండ్ చేశారు.

## మల్లేపల్లి గ్రామంలో సమస్యలను పరిష్కరించండి

- ఎంపీడీవో, కార్యదర్శికి వినతి చేసిన సిపిఎం.





**పాలేరు ఆర్సీ ఆగస్టు18 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో రామచంద్రరావు, గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని, గ్రామంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని, దోమల నివారణకు చర్యలు తీసుకోవడం లేదని, డ్రైనేజీలో శుభ్రం చేయకపోవడంతో సైడ్ కాలవలు మురుగు నీరంతా రోడ్లపైకి రావటంతో గ్రామస్తులు తీవ్ర సిబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వీధిలైట్లు కూడా సరిగ్గా వెళ్ళటం లేదని, విద్యుత్ సమస్య గ్రామాల్లో తీవ్రంగా ఉందని, దీంట్లో ఇండ్లలోనే ఎలక్ట్రికల్ వస్తువులు కాలుపోవడం జరుగుతుందని, గ్రామంలో ఇండ్లలోని చెత్తను సేకరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో రోడ్లపై చెత్తను పెంటదిబ్బలను ) పోస్తున్నారని, దీంతో గ్రామంలో రోడ్ల వెంబడి విపరీతంగా చెత్త పేరుకు పోయిందని, శుభ్రం చేయడం లేదని, గ్రామంలో చెత్త ట్రాక్టర్ కూడా తిట్టడం లేదన్నారు. .గ్రామంలో ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలకు ఆట స్థలాలను శుభ్రపరచడం లేదని వెంటనే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆట స్థలంలో శుభ్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి చీర్ల రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి, మాజీ ఉప సర్పంచ్ మాదాల చిన్న వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంబించిన మంజుల



**కారేపల్లి,ఆగస్టు 18,ప్రజా జ్యోతి:** ఎన్నికల టైములో పేదలకి ఇచ్చిన ప్రతి మాట తెలంగాణ ప్రభుత్వం కార్యరూపం దాలుస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ లు అన్నారు.సోమవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలోనీ రజక కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి,పూర్తి పారదర్శకతతో, రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందనీ తెలిపారు.మొదటి విడతగా సింగరేణి మండలంలో 73 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయన్నారు.రెండో విడతలో సైతం అధిక సంఖ్యలో ఇండ్లను మంజూరు చేయించి మండల వ్యాప్తంగా నిరుపేదలను సొంతింటి కలల నిర్మాణానికి తాము చేదోడువాదోడుగా నిలుస్తామని అన్నారు.సింగరేణి మండలం పై వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు హనీఫ్,ఎండి యాకుబ్ అలీ,షాది ఖానా చైర్మన్ షఫీ, మైనార్టీ జిల్లా కార్యదర్శి షఫీ,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఏ టి డి ఓ అధికారులు

**కల్లూరు ఆగస్టు 18 ప్రజా జ్యోతి:**కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో కల్తీ ఆహారం పై స్పందించిన ఏటీడీవో భారతీదేవి పాఠశాలను పరిశీలించి విద్యార్థినిలతో కల్తీ ఆహారం జరిగిన తీరును జరుగుతున్న విశేషాలను పలుఅంశాలపై పరిశీలించారు. సోమవారం కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో కల్లూరు మండలం అధికారులు తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ నివేదిత పాఠశాలను సందర్శించి పలు అంశముల పై చర్చించారు.కల్తీ ఆహారానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా మండల అధికారులు, భద్రాచలం ఐటిడిఓ కార్యాలయం నుండి ఏటీడీఓ వంటలు చేస్తున్న సిబ్బందిని తొలగించి ఆ స్థానంలో వేరే వాళ్ళని అపాయింట్మెంట్ చేసి కొత్తవారికి అవకాశం కల్పించి పిల్లల్లో ఉన్న కల్తీ ఆహార భయాలను తొలగించి పిల్లలతో మాట మంతి ముచ్చటించి వారిలో ఉన్న భయాన్ని తొలగించారు. అన్నివేళలా ఆశ్రమ పాఠశాలలో ఆహార పదార్థాలు కల్తీలకు తావు లేకుండా మంచి ఆహారాన్ని వంటవార్పును పరిశీలించే విధంగా కమిటీ ఏర్పాటు చేసి పిల్లల్లో శుభ్రత పై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల సిబ్బంది హెచ్ఎం శ్రీనివాసరావు తో మాట్లాడి మరొకసారి ఇటువంటి సంఘటనలు చేసుకోకుండా ఉండాలని, ఇటువంటివి మరలా జరుగుతే ఎంతటి వాడినైనా వదిలిపెట్టేది లేదని అన్నారు, అనంతరం కల్లూరు మండల అధికారులు వారానికి రెండు మూడుసార్లు తనిఖీలలో భాగంగా నిరంతరం ప్రక్రియ చేపడతామని పిల్లలకు భరోసా ఇచ్చారు.



## ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**కారేపల్లి, ఆగస్టు 18, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం చిట్టాని మస్రత్, తనకం మణి, తనకం జ్యోతి ల ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమం మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో నిరుపేదలైన అర్హులకు ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. ఎన్నికల టైములో తెలంగాణ పేద ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని అందులో భాగంగా అర్హులైన పేదలకి ఇండ్లు మంజూరు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన మాట నిల బెట్టుకున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, ప్రముఖ వాణిజ్యవేత సురేందర్ మనియార్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు తాజుద్దీన్, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మేదరి టోనీ, మేదరి రాజా, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో నేతాజీ కి నివాళులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ వర్ధంతి ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో నేతాజీ చిత్రపటానికి పూల మాలవేసి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ నివాళులర్పించారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ తన జీవితాన్ని దేశ స్వాతంత్రం కోసం తృణప్రాయంగా అర్పించారని స్వతంత్ర భారత సైన్యాన్ని నిర్మించి తద్వారా దేశ స్వాతంత్రాన్ని పొందడం కోసం ప్రయత్నం చేశారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువతరాన్ని ఉత్తేజితులను చేసిన చైతన్య వీరుడు సుభాష్ చంద్రబోస్

- ఘనంగా సుభాష్ చంద్రబోస్ 80వ వర్ధంతి వేడుకలు

**బోనకల్,ఆగస్టు18,(ప్రజాజ్యోతి):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 80వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి హాజరైన రావినూతల మాజీ సర్పంచ్,యూత్ అధ్యక్షులు షేక్ వజీర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరంలో ధైర్యవంతులైన నాయకులలో ఒకరైన నేతాజీ సుభాష్ చంద్రబోస్ తన నాయకత్వం,స్వాతంత్ర్య కాంక్షతో భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు,నాకు మీ రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అని యువతరాన్ని ఉత్తేజితులను చేసిన చైతన్య వీరుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు,ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని మరోసారి స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు,ఈ కార్యక్రమంలో కళాశాల రాజశేఖర్,విక్కీ,రాజా,నాగరాజు,వెంకటేష్,బాజీ చరణ్,భాను, పార్థు,వినయ్, సాయి,అనిల్ తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.





# వరద పరిస్థితిపై ముందస్తు అంచనాకు సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఆకేరు, మున్నేరు వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక గత సంవత్సర అనూహ్య వరదలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తలకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆకేరు, మున్నేరు ల వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరా ల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,గత సంవత్సర అనూహ్య వరదల దృష్ట్యా ముందస్తుగానే వరద పరిస్థితి తెలుసుకొని, సహాయక చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఇకపై వరదల గురించి, ముందస్తుగా తెలియడానికి ఆకేరు వాగుకు సంబంధించి తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం వద్ద, మున్నేరు కు సంబంధించి డోర్నకల్ వద్ద సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేసి, 24/7 24 గంటలు గంటలు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి కెమెరా లను కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్,కలెక్టర్ ఛాంబర్ కు అనుసంధానం చేసి, 24 గంటలు నీటి ప్రవాహం ప్రత్యక్షంగా చూస్తూ,ప్రమాద పరిస్థితిని ముందస్తుగా అంచనా వేసి,అవసరమైతే ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా నష్టం వాటిల్లకుండా సురక్షిత ప్రాంతానికి లేదా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లేలా చర్యలు చేపట్టవచ్చన్నారు. ఇట్టి కెమెరా తో అధికారులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా పరిస్థితి ని పర్యవేక్షణ చేయవచ్చన్నారు. ఇప్పటికే మున్నేరు, ఆకేరు నదుల పరివాహక ప్రాంతాల సంబంధిత అధికారులతో వర్షం, వరద పరిస్థితిపై సమాచారం ఎప్పటికప్పుడు సేకరిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుతో అధికారులు, లష్కర్ తదితర సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉంటూ, ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే అవసరం ఉండదన్నారు.ఖమ్మం కాల్వ ఒడ్డు లోని ఇదే తరహా సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. నిరంతరం ఆకేరు,మున్నేరు ప్రవాహం, నీటి మట్టం కెమెరాల ద్వారా చూస్తూ, ముంపు ప్రాంతాల ప్రజలకు వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎంతో వెసులుబాటు కలుగుతుందని,అధికారులకు ముందస్తుగా సహాయ చర్యలు చేపట్టుటకు, ప్రజలు సురక్షితంగా ఉండే అవకాశం వుంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి,అధికారులు తదితరులు ఉన్నారు.

## ఏపీ నేత కరాటం రాంబాబుని కలిసిన షేక్. మెహరాజ్.



**తల్లాడ, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి న్యూస్):** ఏపీలోని జంగారెడ్డిగూడెంలో సీనియర్ నాయకులు కరాటం రాంబాబుని ఖమ్మం జిల్లా తల్లాడకు చెందిన షేక్ మెహరాజ్ (రోబో)కలిశారు. జంగారెడ్డిగూడెంలో ఓ వివాహానికి హాజరైన ఆయనను రోబో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు మాట్లాడుకన్నారు. ఈసారి తల్లాడ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సర్పంచిగా పోటీ చేస్తానని ఆయనకు రోబో చెప్పటంతో.. పోటీ చేస్తే గెలుస్తావని ఆయన ఈయనతో అన్నట్లు రోబో తెలిపారు. ఈ సందర్భంగా ఆ పెద్దమనిషికి రోబో ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## అనంతరాములకు నివాళులర్పించిన డాక్టర్ కాపా మురళీకృష్ణ

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం.



**తల్లాడ(వైరా), ఆగస్టు 18 (ప్రజా జ్యోతి న్యూస్):** వైరా సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి తండ్రి పెరుమాళ్ళ అనంతరాములు (91)సోమవారం కన్నుమూశారు. కుటుంబ సభ్యులు అనుమతితో ఖమ్మం నేత్రనిధికి వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానానికి ముందుకు వచ్చి అందించారు. పెరుమాళ్ళఅనంత రాములు మృతి పట్ల ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ, వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వర రావు లగడపాటి ప్రభాకర్ రావు ఉండ్రు శ్యాంబాబు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు పెనుగొండ ఉపేందర్ రావు మిట్టపల్లి వెంకటరమణ చింతలపూడి వెంకటేశ్వరరావు చింతోజు నాగేశ్వరరావు కొల్లా రాంబాబు రంగా సత్యనారాయణ కొమిరిశెట్టి శ్రీధర్ గజ్జల కృష్ణమూర్తి మిట్టపల్లి నాగేశ్వరరావు మిట్టపల్లి సత్యంబాబు కాటేపల్లి రామకృష్ణ మిట్టపల్లి పల్లి శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల రంగారావు కట్ల నాగరాజు తదితరులు నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చాలి

- గౌడ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్.



**తల్లాడ, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి న్యూస్):** సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను సోమవారం తల్లాడలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు నాసగోని సురేష్ బాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సురేష్ బాబు మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్దార్ పాపన్న గౌడ్ జిల్లా అధ్యక్షులు రావుల గోపిగౌడ్, గౌడ్ సంఘం నాయకులు మొక్కా బసవయ్య, మొక్కా కృష్ణార్జున్, ముత్యాల సత్యం, కొంగల దాసు, రామకృష్ణ, గుండ్ల రాగా, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయిని కలిసిన కాంగ్రెస్ నాయకులు రాయల రాము

**తల్లాడ, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి న్యూస్):** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. సోమవారం చంద్రుగొండలోని దామరచర్లలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అక్కడకు వెళ్లి ఎమ్మెల్యేను, మంత్రిని కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, అయినాల నరసింహారావు, మూకర ప్రసాదు, గుజ్జర్లపూడి చింటూ, తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు

- జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు
- అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ
- మద్యం మత్తులో పట్టుబడిన వాహన దారు ల పై కేసులు నమోదు.





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఇటీవల రాత్రివేళలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో ఆదివారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్,వాహన తనిఖీలు చేపట్టారు.అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేశారు. వారికీ న్యాయ స్థానంలో జైలు శిక్ష, జరిమానాలు పడేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.అదేవిధంగా జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్,ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు.జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం,మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదేశించారు. ముఖ్యంగా మద్యం మాత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టాలని అదేశించారు.ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన అప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని,రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీకోట్టడం జరుగుతోందని, దానివల్ల కూడా ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది అన్నారు.ఈ ఏడాది జనవరి నుండి ఆగస్టు 17వ తేదీ వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 10,141 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వారిపై పోలీసులు వివిధ కోర్టుల్లో ఛార్జ్‌షీట్లు దాఖలు చేశారు. ఈ ఏడాది ఏడు నెలలలో టూ, త్రీ వీలర్స్, 4 వీలర్స్, ట్రాక్టర్లు,టెంపోలు, టిప్పర్లు,బస్సు,లారీలు తదితర 607 రోడ్డు ప్రమాదాలు సంభవించగా, 225మంది మృతిచెందగా, 526 మంది గాయపడ్డారని వివరించారు. ఇందులో 150 ద్విచక వాహన ప్రమాదల్లో 69మంది మృతి చెందారు.

## కాకరవాయిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

- విగ్రహానికి పూలమాలలు వేసి, జెండా ఎగురవేసిన గౌడ కులస్తులు.



**తిరుమలాయపాలెం, ఆగస్టు 18, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. కాకరవాయి గ్రామంలో గౌడ కులస్తులు పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గౌడ సంఘం జెండా ఎగురవేసి సర్దార్ పాపన్న గౌడ్ కు జై అంటూ నినాదాలు చేస్తూ బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షుడు సురిగి రాములు మాట్లాడుతూ.. బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సురిగి ఎల్లయ్య పెద్ద గౌడ్, సురిగి పెదరాములు, సురిగి సైదులు, కొత్త సైదులు, పుల్లెంల సోమయ్య, సురిగి సతీష్, సురిగి శ్రీకాంత్, సురిగి మధు, సురిగి లింగయ్య, అండెం నాగేష్, అండెం సైదులు, లింగాల నాగరాజు, గంధసిరి వెంకటేశ్వర్లు, కొత్త శ్రీను, చెవగాని సుధాకర్,అండెం ఎల్లయ్య, కొత్త చంద్రయ్య, సురిగి ఆంజనేయులు, గుణగంటి నవీన్, గుణగంటి నరేష్, సురిగి వీరయ్య,సురిగి సతీష్, పుల్లెంల శ్రీను, కొత్త ఉమేష్, కొత్త మహేష్, కొత్త నరసింహ గౌడ్, సురిగి గణేష్,అండెం లింగయ్య, మొరిగాలా నవీన్, గుణగంటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర తండాలో ప్రత్యేక వైద్య శిబిరం

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం చేస్తున్న వైద్యాధికారులు.




**తిరుమలాయపాలెం, ఆగస్టు 17, ప్రజా జ్యోతి :** తిరుమలయపాలెం మండలం అజ్మీర తండా, రాకాసి తండాలలో ముందస్తు చర్యలలో భాగంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తత చేస్తూ ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందిస్తున్న పల్లె దవాఖాన వైద్యాధికారులు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రస్తుతము ఉన్న పరిస్థితుల రీత్యా వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ శుభ్రత, పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తుంది డెంగ్యూ, మలేరియా, విష జ్వరాల లాంటివి ప్రబలకుండా తండాలలో తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. నిత్యం ప్రజల చెంతనే ఉంటూ వైద్య పరంగా ఇల్లు, ఇల్లు తిరుగుతూ ఎక్కడ కూడా దోమలు నిల్వ ఉండకుండా ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న పల్లె దావకాన సిబ్బంది గత సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఏరియాలో డెంగ్యూ మలేరియా ప్రబలకుండా ముందస్తు చర్యలు చేస్తున్నారు. గ్రామాలలో వీధులు వీరితోపాటు గ్రామపంచాయతీ సెక్రటరీ కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి గ్రామపంచాయతీలో బ్లీచింగ్, ఫాగింగ్ లాంటి ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపిస్తూ ఎలాంటి విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేస్తున్నారు ఎప్పటికప్పుడు ఏ మాత్రం చిన్న జ్వరం ఉన్నా డెంగ్యూ పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన ఔషధాలు సమకూరుస్తూ గ్రామాలలో సేవలు చేస్తున్నారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచనలు చేస్తున్నారు ఏదైనా చిన్నపాటి ఇబ్బంది కలిగినా కానీ ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచనలు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రహమాన్, హెచ్ ఈ ఓ రామయ్య, ఏఎన్ఎం నాగవేణి, సీత, అనిత, ఎం ఎల్ హెచ్ పి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రజా ప్రయోజనాలకు అవసరమయ్యే విధంగా చూడండి : ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి ఆగస్టు18(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ప్రక్కన అసంపూర్తిగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి సోమవారం రాత్రి పరిశీలించారు. మార్కెట్ నిర్మాణం మొదలుపెట్టి సంవత్సరాలు గడుస్తున్నా దాని నిర్మాణం పూర్తి కాలేదని, దానికి ఫండ్స్ కూడా లేవని, మున్సిపల్ కార్యాలయం పక్కన వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు కేటాయిస్తే దుర్వాసన వస్తుందని, అవసరమైతే మార్కెట్లకు వేరే చోట స్థలాన్ని కేటాయించుదామని, ఈ నిర్మాణంలో ఉన్న దాన్ని సత్తుపల్లి లోని ప్రభుత్వ కార్యాలన్నీ ఒకే చోట ఏర్పాటు చేపిస్తే ప్రజలకు ప్రయోజనాలు పొందుతారని ఆమె వారితో చర్చించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండటం వలన ప్రజలకు, సత్వరంగా సేవలు అందుతాయని,దీని ద్వారా సమయం, వ్యయం ఆదా అవుతాయని ఒక ప్రతిపాదన తీసుకురావాలని వారికి తెలియజేశారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ నరసింహ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు,గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం తుమ్మలతోనే సాధ్యం

- ఇందిరమ్మ ఇండస్ శంకుస్థాపన డివిజన్ కార్పొరేటర్ బాణాల అనిత లక్ష్మణ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక 46వ డివిజన్లో మంజూరైన ఇండ్ల లబ్ధిదారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న 46వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ బాణాల అనిత లక్ష్మణ్ ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు ఖమ్మం నగరంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదోడి సొంతింటి కల సాకారం చేయుటకు ఇండ్ల నిర్మాణాన్ని ఒక ఉద్యమం లాగా చేపట్టారని అన్నారు.తుమ్మల అనాడు ఎన్నికలలో ఇచ్చిన హామీనీ తుచ తప్పకుండా నెరవేరుస్తున్నారని, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇండ్లు అందజేయడమే పరమావధిగా పెట్టుకుని అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని అన్నారు. అర్హత గల ప్రతి కుటుంబానికి ఇల్లు అందజేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు,బంధువులు,డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు నగర కాంగ్రెస్ నాయకులు మరాఠీ బీరేష్ డివిజన్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు వట్టికూటి ఉమాదేవి ఆలేటి పావని తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని మేయర్ పూనుకొల్లు నీరజ తో కలిసి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ప్రజల నుంచి సమస్యలను స్వీకరించి,తక్షణమే స్పందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని మూడు ముఖ్యమైన జోన్లలో నిర్వహించారు.కొత్త మున్సిపల్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం తో పాటు నార్త్ జోన్ బల్లేపల్లి నార్త్ జోనల్ కార్యాలయం సౌత్ జోన్ పాత మున్సిపల్ కార్యాలయం ఈ కార్యక్రమాల్లో వార్డ్ ఆఫీసర్లు,ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులు, సానిటేషన్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖలకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** సోమవారం స్థానిక బురహన్ పురం కు చెందిన ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కొప్పెర జానకి రాములు – ఉమారాణి దంపతుల ప్రధమ కుమారుడు కార్తీక్ సాయి,స్నేహ ల నిశ్చయ తాంబూలం కార్యక్రమం లో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ పాల్గొన్న కొప్పెర జానయ్య, కొప్పెర శ్రీనివాసరావు, కొప్పెర సతీష్ కుమార్, కొప్పెర కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**సత్తుపల్లి ఆగస్టు18(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి పి.వి.ఎన్ సింగరేణి కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో బ్రహ్మశ్రీ రవికుమార్ పండితుల ఆధ్వర్యంలో కాళ్లకూరి విరాట్ ఆచార్య బ్రహ్మత్వంలో ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవోపేతంగా , శాస్త్రముక్తంగా నిర్వహించారు. అంత్యంత సుందరంగా నిర్మించిన ఆలయంలో వేద మంత్రోశ్చరణలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కాలనీ కుటుంబ సభ్యులు,సింగరేణి అధికారులు,ప్రజా ప్రతినిధులు,యూనియన్ ప్రతినిధులు పాల్గొని పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు, వేదమంత్రాలతో కాలనీలో ఆడపడుచులు,సోదర, సోదరీమణులు అందరితో కుంకుమార్చన నిర్వహించారు. పోచమ్మ తల్లి,అమ్మవారి విగ్రహ దాత వస్తాదుల రామచందర్,కనక తార దంపతులు పోచమ్మ తల్లి అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. కాలనీలో కుటుంబ సభ్యుల, బంధుమిత్రులతో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు,సత్తుపల్లి ప్రజా ప్రతినిధులు,యూనియన్ ప్రతినిధులు,ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **గతం కంటే అధికంగా 3250 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా**
- **ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి**
- **15 రోజులకు ఒకసారి 2 దఫాలుగా యూరియా చల్లితే మెరుగైన ఫలితాలు**
- **యూరియా సరఫరాపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్.**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జిల్లాలో సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం కంటే నేటికీ 3250 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో యూరియా లభ్యత, సరఫరాపై సంబంధిత జిల్లా, మండల వ్యవసాయ అధికారులు,ఏఈఓలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్ అధికారులు, పోలీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుతం 2700 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని, రైతులు అనవసరంగా గందరగోళానికి గురి కావద్దని అన్నారు.రైతులు ప్రస్తుత అవసరాలకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. ఎకరం భూమికి బస్తా యూరియా వేయాల్సి వస్తే ఒకేసారి వేయకుండా 15 రోజులలో 2 దఫాలుగా యూరియా చల్లడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని, దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి రైతుల అవసరం మేరకు మాత్రమే యూరియాను అమ్మేలా చూడాలని అన్నారు.కల్లూరు, తల్లాడ ప్రాంతంలో మరింత మానిటరింగ్ అవసరమని అన్నారు. ఏ.ఈ.ఓ లతో సమన్వయం చేసుకుంటూ లైన్లు లేకుండా సజావుగా యూరియా అమ్మాలని అన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులు తన పరిధిలో రైతులు ఒకేసారి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు చెప్పులు లైన్ లో పెడ్తున్నారు అనే పరిస్థితి ఉంటే సంబంధిత సొసైటీ అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని, రైతులు నిర్దేశించిన టైంలో వచ్చి 10 నుంచి 15 నిమిషాలలో యూరియా తీసుకొని వెళ్లేలా ఉండాలని అన్నారు.యూరియాను అధికంగా కొంటున్న, తరచుగా కొంటున్న వారిని గుర్తించాలని అన్నారు. సన్న, చిన్నకారు రైతులకు యూరియా బ్యాగుల సరఫరాను ప్రాధాన్యతగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా డైవర్ట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి రోజు యూరియా స్టాక్ వివరాలు అందరికి తెలియజేయాలని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా ఒక చోట అధిక సంఖ్యలో రైతులు యూరియా కోసం వస్తే ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తీసుకుని వచ్చి పంపిణీ చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ రైతులు ధర్నా చేయాల్సిన అవసరం లేదని అన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా సేల్ పెంచాలని అన్నారు.యూరియా అందుబాటులో ఉన్న కొంత మంది కావాలని తప్పుడు ప్రచారాలు చేసి రైతులతో ధర్నా చేయించాలని చూస్తున్నారని,అవసరం ఉన్న చోట స్టాక్ కేటాయించి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య,జిల్లా సహకార అధికారి గంగాధర్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు నిర్ణీత నమూనాలో సమర్పించాలి


- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
- **ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు నిర్ణీత నమూనాలో సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూప్రభుత్వ కార్యాలయాల పై విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయ భవనాలపై, వీలున్న ప్రదేశాల్లో సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన విద్యుత్ బిల్లుల వివరాలు, రూఫ్ టాప్ ఏరియా,బిల్డింగ్ ఏజ్, యూ.ఎస్.సి.నెంబర్,క్యాటగిరి ఎల్.టి,హెచ్.టి వంటి వివరాలను నిర్ణీత ప్రొఫార్మాలో సమర్పించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.ఖమ్మం జిల్లాలో 4 వేల 700 కు పైగా ప్రభుత్వ కనెక్షన్ లు ఉన్నాయని, 30 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవకాశాలు ఉన్నట్లు విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారని అన్నారు. ప్రతి అధికారి తమ కార్యాలయ భవనం, రూఫ్ టాప్,జి.పి.ఎస్. కో ఆర్డినేట్స్, ఎలక్ట్రికల్ ప్యానెల్ వంటి అంశాల ఫోటోలు సమర్పించాలని అన్నారు.విద్యా శాఖ పరిధిలోని విద్యా సంస్థలు, సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్, పర్యాటక శాఖ రిసార్ట్స్,అటవీ శాఖ కార్యాలయాలు,దేవాదాయ శాఖ పరిధిలో,పంచాయతీ రాజ్,కార్పోరేషన్ మొదలైన వివిధ శాఖల అధికారులు సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు వివరాలు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర పన్నుల నికర ఆదాయంలో గత ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రాలకు రావాల్సిన వాటా ఎంత

- **15వ ఆర్థిక సంఘం సూచన, కేంద్రం చేపట్టిన అధికార వికేంద్రీకరణ స్థాయి, రాష్ట్ర నిర్దిష్ట గ్రాంట్ల వివరాలు తెలపండి**
- **లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**
- **లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** కేంద్ర పన్నుల నికర ఆదాయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రాలకు రావాల్సిన వాటా ఎంత అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా సోమవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ. రాష్ట్రాలకు వాటా పై 15వ ఆర్థిక సంఘం సూచన,ప్రభుత్వం చేపట్టిన అధికార వికేంద్రీకరణ స్థాయి, రాష్ట్ర నిర్దిష్ట గ్రాంట్ల వివరాలను తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.రాష్ట్రాల వాటా రూ. 12.86లక్షల కోట్లు2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి.. పన్నులు, సుంకాల నికర ఆదాయంలో రాష్ట్రాల వాటా మొత్తం రూ. 12,86,885.44కోట్లు ఉన్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి తెలిపారు. 41 శాతం తక్కువగా ఉందా అని ఎంపీ ప్రశ్నించగా 15వ ఆర్థిక సంఘం ఆమోదించబడిన సిఫార్సుల ప్రకారం ఉన్నట్లు పేర్కొన్నారు.స్థానిక సంస్థలకు కేంద్రం నేరుగా ఎలాంటి పన్ను కేటాయించలేదని తెలిపారు.రాష్ట్ర నిర్దిష్ట గ్రాంట్లను కేంద్రం విడుదల చేయట్లేదు.15వ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులపై తీసుకున్న చర్యలకు సంబంధించిన మెమోరాండంలో రాష్ట్ర- నిర్దిష్ట గ్రాంట్లను ప్రత్యేకంగా అంగీకరించలేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పేర్కొన్నారు. దీని ప్రకారం.. రాష్ట్ర – నిర్దిష్ట గ్రాంట్లను విడుదల చేయడం లేదని వివరించారు.